పిల్లలను పనుల్లో పెడితే చర్యలు

ప్రజాశక్తి - కరప

బడి ఈడు పిల్లలను పనుల్లో పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ లేబర్ అధికారి వి.పద్మావతి హెచ్చరించారు. శనివారం మండలంలోని కొరుపల్లి, పెదకొత్తూరు, చిన్నకొత్తూరు, యండమూరు గ్రామాల్లోని కిరాణా షాప్స్, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రదేశాల్లో బడి మానేసిన పిల్లల కోసం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ అధికారి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడులకు వెళ్లే విధంగా ఉండాలని, పనుల్లో పెట్టరాదని తల్లిదండ్రులను కోరారు. పిల్లలను పనుల్లో పెట్టుకున్న యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇటుక బట్టీల్లో తనిఖీలు చేస్తున్న అధికారులు

సమస్యల్లో అతిథి అధ్యాపకులు

- నేటికీ అరకొర జీతాలే శరణ్యం
- ఉద్యోగ భద్రత లేక ఆందోళన
- ఆర్థిక ఇబ్బందులతో సతమతం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పదేళ్లుగా పని చేస్తున్నా రూ.10 వేలు మించి వేతనం రావడం లేదని పలువురు అతిథి అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరలు ఆకాశాన్నంటుతున్నా తమ వేతనాల్లో దశాబ్ద కాలంగా ఎటువంటి మార్పు లేదని ఆవేదన చెందుతున్నారు. శ్రమకు తగిన ఫలితం దక్కక అనేక అవస్థలు పడుతున్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, గెస్ట్ అధ్యాపకుల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సిలు మాత్రమే తమ సమస్యలపై గళం విప్పుతున్నారన్నారు. దీనిపై అధికార పార్టీ ఎంఎల్‌ఎలూ స్పందించాలని వారు కోరుతున్నారు.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 100 మంది, డిగ్రీ కాలేజీల్లో 230 మంది, ఎపి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలల్లో 170 మంది అతిథి అధ్యాపకులు (గెస్ట్ లెక్చరర్లు) పని చేస్తున్నారు. కళాశాలల్లో అధ్యాపకుల కొరత కారణంగా 2014లో ప్రభుత్వం వీరిని నియమించింది. జూనియర్ కళాశాలల వారికి గంటకు రూ.150, డిగ్రీ వాళ్లకు రూ.200, గురుకుల పాఠశాలల్లో టిజిటిలకు రూ.141, పిజిటిలకు గంటకు రూ.161 వంతున రోజుకు ఎన్ని గంటలు బోధిస్తే అన్ని గంటల వంతున లెక్కించి గౌరవ వేతనంగా ప్రభుత్వం చెల్లిస్తోంది. ఒక్కొక్కరు నెలకు సగటున 120 నుంచి 130 గంటలు బోధిస్తున్నారు. అయితే నెల వేతనానికి పరిమితి విధించడంతో ఎన్ని ఎక్కువ గంటలు పని చేసినా పరిమిత వేతనం చెల్లించేలా నిబంధనలు విధించారు. ఆరు నెలల కితం ప్రభుత్వం డిగ్రీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో పని చేస్తున్న వారికి వేతనాలు పెంచి అమలు చేసింది. కాని జూనియర్ కాలేజీల్లో పని చేస్తున్న వారిని మాత్రం గాలికొదిలేసింది.

రూ.10 వేలు వేతనంతో సరి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్ట్ వ్యవస్థని 2012లో అప్పటి ప్రభుత్వం నిలిపేసింది. ఆ సమయంలో ఇంటర్మీడియట్ వ్యవస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ గెస్ట్ ఫ్యాకల్టీ వ్యవస్థను తెరపైకి తెచ్చింది. విభజన అనంతరం తెలంగాణలో ఇంటర్మీడియట్ వ్యవస్థలో పనిచేసే అతిథి అధ్యాపకులకు రూ.10 వేల నుంచి వేతనాన్ని రూ.21,600కి పెంచింది. ఆ తర్వాత కాలంలో మరోసారి దీన్ని రూ.28 వేలకు పెంచింది. కాని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అతిథి అధ్యాపక వ్యవస్థ కొనసాగుతున్నా నాటి నుంచి నేటి వరకూ రూ.10 వేలు మాత్రమే వేతనంగా ఇస్తుంది. ఇంటర్మీడియట్ వ్యవస్థలో పనిచేసే గెస్ట్ ఫ్యాకల్టీల విషయంలో జీతాల చెల్లింపుల్లో భారీ వ్యత్యాసం కన్పిస్తోంది. జూనియర్ కళాశాలల్లో పనిచేసే అతిథి అధ్యాపకులకు రూ.10 వేలతో సరిపెడితే ఇదే వ్యవస్థలో ఉన్న బిసి వెల్ఫేర్‌లో టిజిటిలకు రూ.19 వేలు, పిజిటిలకు రూ.24 వేలు, సోషల్ వెల్ఫేర్ టిజిటిలకు రూ.19,350, పిజిటిలకు రూ.24,100, జెఎల్‌లకు రూ.26 వేలు ఇస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేసే వారికి మాత్రం రూ.57,100, పార్ట్ టైం అధ్యాపకులకు రూ.37,100, ఎంటిఎస్‌లకు రూ.57,100తో బాటు డిఎను కూడా ఇస్తున్నారు. జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లకు మాత్రం పదేళ్ల క్రితం నాటి పద్ధతినే అవలంబిస్తూ గంటల ప్రాతిపదికన రూ.10వేలు మించకుండా వేతనం ఇస్తున్నారు. ఒకే వ్యవస్థలో విద్యా అర్హతలు, పనిచేసే విధానంలో సమానంగా ఉన్నప్పటికీ వేతనంలో వ్యత్యాసాలు ఉండటంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

సుప్రీం కోర్టు చెప్పినా...

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చినా ఇక్కడ ఇంటర్మీడియట్ వ్యవస్థలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు మాత్రం కనీస వేతనం ఇవ్వకపోవడం శోచనీయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో పలువురికి వేతనాలు పెంచినా తమకు మాత్రం పెంచకుండా అన్యాయం చేసిందని విమర్శిస్తున్నారు. ఏ రోజుకైనా తమ జీవితాలను బాగు చేస్తుందని ఆశా భావంతో పని చేస్తున్నారు. ప్రస్తుత జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

పెరుగుతున్న ధరలతో ఇబ్బందులు

ప్రభుత్వం జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తుంది. అన్ని రకాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. పదేళ్లలో ధరలు పదిరెట్లకుపైగా పెరిగాయి. గ్యాస్, పెట్రోలు, కరెంటు ఛార్జీలు, ఆర్‌టిసి బస్సు ఛార్జీలు అదనం. ఈ నేపథ్యంలో గెస్ట్ లెక్చరర్లకు ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి, పెరిగిన ధరలతో ఏమాత్రం సంబంధం లేకుండా ఉంది. దీంతో కుటుంబ పోషణ భారమైంది. ప్రభుత్వం ఇచ్చే రూ.10వేలు ఇంటి అద్దెలు, కరెంటు, ఇతర బిల్లులకే సరిపోవడం లేదు. దీంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

'మినీ'లను మెయిన్ సెంటర్లగా మార్చాలి

-కలెక్టరేట్ వద్ద ధర్నాలో యూనియన్ నేతల డిమాండ్

ప్రజాశక్తి - కాకినాడ

అంగన్‌వాడీ వ్యవస్థలో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్పు చేయాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ వద్ద శనివారం ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్య కర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్పు చేస్తూ తక్షణ మే జిఒ విడుదల చేయాలని, 42 రోజుల సమ్మె ఒప్పందాన్ని అమలు చేయాలని, మినీ వర్కర్లకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు, ప్రమో షన్లు, వేసవి సెలవులు ఇవ్వాలని నినాదాల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు దడాల పద్మ, ఏరు బండి చంద్రావతి మాట్లాడారు. 42 రోజుల పాటు రాష్ట్రవ్యాప్త సమ్మె ముగిసి నేటికీ ఎనిమిది నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం రాసి ఇచ్చిన ఒప్పందం మేరకు ఏ ఒక్క డిమాండ్‌ను నెరవేర్చలేదని విమర్శిం చారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి రాష్ట్ర అప్పులను కారణంగా చూపడం మానుకోవాలన్నారు. 300 కుటుంబాలకు మినీ సెంటర్ ఉండాల్సి ఉండగా 1500 కుటుంబాలలో కూడా మినీ సెంటర్లను నిర్వహిస్తూ మినీ వర్కర్లను బానిసలు కంటే దారుణంగా పని చేయిస్తున్నా రన్నారు. సుప్రీంకోర్టు తీర్పును సైతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 42 రోజుల సమ్మె ఒప్పందం అమలుకు దశలవారి పోరాటాలకు అంగన్‌వాడీలు సిద్ధపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మాలకా రమణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మెడిశెట్టి వెంకటరమణ, కాకినాడ రూరల్ కన్వీనర్ టి.రాజా అంగన్‌వాడీల సంఘీభావం తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ ధర్నాలో కోశాధికారి రమణమ్మ, జ్యోతి, ధనలక్ష్మి, చామంతి, లక్ష్మి, మేరీ సమాధానం, ఎస్తేరు రాణి, రాజేశ్వరి, భాంధవి, నాగమణి, తులసి, వీరమణి, వసుధ, జయ, నాగ సూర్యకళ పాల్గొన్నారు.

8న మత్స్యకారులకు ఓఎన్‌జిసి పరిహారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మత్స్యకారులకు ఓఎన్‌జిసి చెల్లించాల్సిన పరిహారం రూ.149 కోట్లను డిసెంబర్ 8న అందజేయడం జరుగుతుందని ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 21న జరిగే ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ఈ పరిహారాన్ని అందజేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు భావించారని, అయితే ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ ఉండటంతో ఈ పరిహారాన్ని డిసెంబర్ 8న అందజేస్తారని వివరించారు. శాసన సభ విప్‌గా ఎంపికైన సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయనను ఘనంగా సత్కరించారు.

సుబ్బరాజును సత్కరిస్తున్న టిడిపి శ్రేణులు

23వ రోజుకు క్లాప్ డ్రైవర్ల ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

బకాయి జీతాలు చెల్లించాలని క్లాప్ డ్రైవర్లు చేస్తున్న ఆందోళన శనివారం నాటికి 23వ రోజుకు చేరింది. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జరుగుతున్న క్లాప్ డ్రైవర్ల నిరసన శిబిరాన్ని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.చంద్రావతి సందర్శించి క్లాప్ డ్రైవర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు. అవసరమైతే క్లాప్ డ్రైవర్లకు మద్దతుగా అంగన్ వాడీ వర్కర్లు కూడా పోరాటానికి దిగుతారని హామీ ఇచ్చారు. విజయం సాధించే వరకు పోరా డాలని ఆమె పిలుపునిచ్చారు. గత ఏడాది అంగన్ వాడీలు చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. రిటైర్డ్ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంచెపు సత్తిరాజు, సిఐటియు కాకినాడ రూరల్ కన్వీనర్ టి.రాజా క్లప్ డ్రైవర్లకు మద్దతు ఇచ్చారు. అధికారుల వైఖరిలో మార్పు రాకపోతే ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిం చేలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకటరమణ, క్లాప్ డ్రైవర్ యూనియన్ నాయకులు సంతోష్, శివ శంకర్, దుర్గాప్రసాద్, రమణ, ఆర్ వెంకటేష్, శివ, కొండబాబు, రాజు, సూరిబాబు, దుర్గబాబు పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్ల ఆందోళనకు మద్దతు ఇస్తున్న అంగన్‌వాడీ సంఘం నేత

డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

వాకతిప్ప గ్రామానికి చెందిన ఎస్‌సి పేటలో ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ ప్రతిపాదన విరమించుకోవాలని సిపిఎం మండల నాయకులు గుర్రాల అప్పారెడ్డి కోరారు. శనివారం డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయవద్దు అంటూ రెవె న్యూ, మండల పరిషత్ కార్యాలయాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి పేటను దరిచేర్చి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి సలహాలు ఇచ్చే అంశాన్ని విరమించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమం తప్పదన్నారు. వేరేచోట స్థలాన్ని సేకరించి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి తప్ప ఎస్‌సిలు నివసిస్తున్న ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే యోచన సరి కాదన్నారు. డింపింగ్ యార్డు ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతంలో నివసించే ఎస్‌సిలు అనారోగ్యాల భారిన పడే పరిస్థితి ఉందని, కావున తక్షణమే ఆ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 2014లో బాణసంచా పేలి సుమారు 18 మంది దుర్మరణం చెందారని, అప్పటి టిడిపి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భూమిని పంపిణీ చేస్తూ పట్టాలు ఇచ్చిందని, అయితే నేటికీ ఆ భూమి ఎక్కడుందో చూపడం లేదని విమర్శంచారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనైనా బాధిత కుటుంబాలకు భూమిని చూపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి.సత్యవేణి, ఎ.వీరబాబు, ఎ.వాసు, ఎ.సుబ్రమణ్యం, వి.సతీష్ పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నాలో మాట్లాడుతున్న అప్పారెడ్డి

104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - సామర్లకోట

104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని 104 ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పి శ్రీకాంత్ కోరారు. శనివారం మండలంలోని పనసపాడు గ్రామ సర్పంచ్ చీకట్ల వెంకటేష్‌కు ఆయన వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతీ నెల వేతనాలు సక్రమంగా ఇవ్వాలని, 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా నిర్వహించాలని కోరారు. యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని కోరారు. తమ డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగుల సంఘం కోశాధికారి సిహెచ్.శ్రీను పాల్గొన్నారు.

సర్పంచ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

ఆదిత్యలో అన్నదానం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్యాప్రాంగణంలో శనివారం అన్నదానం కార్యక్రమం జరిగింది. గత వారం రోజులుగా జరుగుతున్న సహస్ర చండీ యాగం ముగింపు కార్యక్రమం శనివారం నాటితో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య యాజమాన్యం డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతులు, డాక్టర్ సతీష్‌రెడ్డి, శృతి రెడ్డి దంపతులు, కృష్ణ దీపక్ రెడ్డి, సుగుణ రెడ్డి దంపతులు, చైతన్య గ్రూప్ అధినేతలు చింతా వెంకట రెడ్డి దంపతులు, జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్ర దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లమిల్లి శేషారెడ్డి మీడియాతో మాట్లాడుతూ విద్యార్థిలో విశ్వాసం పెంపొందించడానికి ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమన్నారు. అందుకు విద్యార్థులకు రెండు మార్గాలలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌ను తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

26న కేంద్ర కార్మిక, రైతు సంఘాల ధర్నా

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 26న కలెక్టరేట్ వద్ద జరిగే కార్మిక, రైతు సంఘాల ధర్నాను జయప్రదం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ ఎదుట కార్మిక, రైతు సంఘాల నాయకులు ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా 13 కేంద్ర కార్మిక, 500 రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాల్లో నవంబరు 26 దేశవ్యాప్త ధర్నాకు పిలుపునిచ్చాయని తెలిపారు. మోడీ ప్రభుత్వం ముందు దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు పదేళ్ల క్రితం పెట్టిన 15 డిమాండ్లలో ఏ ఒక్కటిని నెం వేర్చలేదన్నారు. ఆయా డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న ఈ ధర్నాలో కార్మికులు, రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆదినారాయణ, ఎఐసిసిటియు రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ, మెడిశెట్టి వెంకటరమణ, టి.రాజా పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల నేతలు

ఆదిత్యలో ముగిసిన వర్క్‌షాప్

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య విశ్వవిద్యాలయం కంప్యూ టర్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో ఆధునిక వెబ్ టెక్నాలజీలపై నిర్వహించిన 4 రోజుల సమగ్ర వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. ఈ వర్క్‌షాప్‌లో రియాక్ట్, నోడ్.జె ఎస్ టెక్నాలజీలో ప్రాథమికం నుంచి ఆధునిక స్థాయికి పైగా నైపుణ్యాలను విద్యార్థులు అభ్యసించారని విభాగాధిపతి డాక్టర్ ఎం.వంశీకృష్ణ తెలిపారు. ప్రాజెక్ట్ ఆధారిత అధ్యయనాలు, ప్రాక్టికల్ శిక్షణ విద్యార్థులపై గొప్ప ప్రభావం చూపాయని అన్నారు. సీనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, క్రిఫీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రతినిధి సుష్మిత పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్ (అకడమిక్) డాక్టర్ రమశ్రీ, ఇంజనీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ సంజయ్ డోలా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అతిథికి మెమోంటో అందచేస్తున్న విభాగాధిపతి వంశీకృష్ణ

వల్లభస్వామికి రూ.3.59 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు వివిధ రూపాల్లో 3.59 లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు వెల్లడించారు. దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.2,38,620, అన్నదాన విరాళాల ద్వారా రూ.85,895, కేశఖండన ద్వారా రూ.5,560, తులాభారం ద్వారా రూ.500, లడ్డు ప్రసాదం ద్వారా రూ.28,665 వెరసి రూ.3,59,240 ఆదాయం సమకూరిందని తెలిపారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



జీడిపిక్కల ఫ్యాక్టరీ మూత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని చిన్నింపేట జీడి పిక్కల ఫ్యాక్టరీ శుక్రవారం రాత్రి అకస్మాత్తుగా లే ఆఫ్ ప్రకటించి తాళాలు వేసి యాజమాన్యం పరారయింది. ఈ నేపథ్యంలో కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులు రోడ్డున పడ్డారు. కర్మాగారం వద్ద కార్మికులు బైఠా యించి నిరసన తెలిపారు. ఈ విషయమై బోర్డు మెంబ ర్ రమేష్‌కు పలువురు కార్మికులు ఫోన్ చేయగా ఈనెల 23వ తేదీన వచ్చి అప్పటివరకూ రావలసిన వేతనాలు, ఇతర బకాయిలను చెల్లిస్తామని తెలిపారు. రాత్రికి రాత్రి కర్మాగారం మూసివేస్తే మా కుటుంబాలు ఎలా పోషించుకోవాలని కార్మికులు ఆందోళన చెందుతు న్నారు. కార్మికులు తాము పని చేసిన కాలంలో సంవత్సరానికి రెండు లక్షల రూపాయలు నష్టపరి హారాన్ని యాజమాన్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా రు. కార్మిక శాఖ అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

పరిశ్రమ వద్ద ఆందోళన చేస్తున్న మహిళా కార్మికులు

ఫ్యాక్టరీని ప్రభుత్వమే నడపాలి

ఆకస్మికంగా లే ఆఫ్ ప్రకటించి 300 కుటుంబాలను రోడ్డు పడేసిన ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కొనసాగించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజకుమార్, మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. జీడిపిక్కల ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కార్మికులకు రావలసిన పిఎఫ్, ఇఎస్ఐతోపాటు కనీస వేతనాలు చెల్లించాలన్నారు. లాభాలలో నడుస్తున్న జీడి పిక్కల ఫ్యాక్టరీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సిబ్బంది లేకపోవడంతో ఖాళీగా కన్పిస్తున్న కార్యాలయం

సర్వేలతో ఉద్యోగుల బిజీ బిజీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పలు రకాల సర్వేలతో సచివాలయ ఉద్యోగులు బిజీ బిజీగా ఉన్నారు. దీంతో సచివాలయాలు బోసు పోతున్నాయి. ప్రజలకు అవసరమైన సేవల కోసం సచివాలయాలకు వచ్చినా ఫలితం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం సచివాలయ సిబ్బందికి జియో టాగింగ్ సర్వే, ఎన్‌పిసిఐ (బ్యాంక్‌కు ఆధార్ లింకేజి) నైపుణ్య గణన, తదితరాలకు సంబంధించి గడువు తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించింది. గత ప్రభుత్వంలో ఈ సర్వేలన్నీ వాలంటీర్లు ద్వారా జరిగేవి. ఆ సర్వేలను ప్రస్తుతం సచివాలయం సిబ్బందికి అప్పగించడంతో ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితి నెలకుంది. సిబ్బంది ఎప్పుడు వస్తారో చెప్పలేని దుస్థితి సచివాలయాల్లో నెలకొంది. సచివాలయాల్లో కనీసం ఒకరినైనా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - సామర్లకోట

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం అమ్మనమ్మ అపార్ట్‌మెంట్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఎపిఆర్‌సిఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడారు. తొలుత రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళు లర్పించారు. పట్టణంలో దశాబ్దాల కాలంగా అమ్మనమ్మ అపార్ట్‌మెంట్, ఇతర చోట్ల అద్దెకు జీవిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లూరి రాజబాబు, కుంచే అంజి బాబు, కడితి సతీష్, మడికి సత్యం, డి నారాయణమూర్తి, బొచ్చ యేసు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య రక్షణలో పత్రికలు కీలకం

ప్రజాశక్తి - కాజులూరు

ప్రజాస్వామ్యానికి పత్రికలే వెన్నెముఖ అని అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ వనుం శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని గొల్లపాలెం ప్రాథమిక పాఠశాలలో పత్రికలు ప్రజాస్వామ్యం అనే అంశంపై విద్యార్థులకు వ్యాసన రచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండి యా 1966 నవంబర్ 16న స్థాపించడం జరిగిందని, నాటి నుంచి పత్రికా దినోత్సవం జరుగుతుందన్నారు. క్విజ్ పోటీల్లో విజేతలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ గొల్లపాలెం అధ్యక్షురాలు తాడి భువనేశ్వరి, సీనియర్ జర్న లిస్టులు తాడి వెంకటరెడ్డి, కాదా గణేష్‌కుమార్, గణపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

40 కాసుల బంగారం, రూ.2.70 లక్షల సొత్తు స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని సాగిపాడు గ్రామంలో ఈనెల 2న జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 40 కాసుల బంగారం, రూ.2.70 నగదును స్వాధీనం చేసుకున్నారు. గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో దేవరపల్లి సిఐ బి.నాగేశ్వరనాయక్, ఎస్ఐ కె.సతీష్‌కుమార్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. మండలంలోని సాగిపాడు గ్రామంలో ఈనెల రెండవ తేదీ రాత్రి 7:50 గంటల ప్రాంతంలో ఇంటి యజమాని భూమిపాటి శ్రీనివాస్ తన కూతుర్ని దించేందుకు హైదరాబాదుకు బస్సులో వెళ్ళారు. ఆ సమయంలో ఇంట్లో భూమిపాటి శారద, ఆమె తల్లి గరిమెళ్ల సూర్యకాంతం ఉన్నారు. ఇదే అదునుగా భావించిన ఇద్దరు వ్యక్తులు ముసుగులు ధరించి ఇనుప రాడ్లతో ఇంట్లోకి చొరబడ్డారు. అడ్డొచ్చిన తల్లీకూతుళ్లపై రాడ్లతో దాడి చేశారు. వారిని కట్టివేసి రూ.3.50 లక్షల నగదు, 40 కాసుల బంగారు నగలు, వెండి వస్తువులను తీసుకుని పారిపోయారు. దీనిపై భూమిపాటి శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేశారు. దేవరపల్లి సిఐ బి.నాగేశ్వరనాయక్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టారు. కామవరపుకోట మండలం పాత కొండగూడెంకు చెందిన చీకట్ల సతీష్, రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరుకు చెందిన షేక్ అబ్దుల్ బాదుల్లా షరీఫ్, గోపాలపురం మండలం తొర్లపూడి గూడెంకు చెందిన నక్క కిషోర్‌బాబులను నిందితులుగా గుర్తించారు. వీరిలో షేక్ అబ్దుల్ బాదుల్లా షరీఫ్, నక్క కిషోర్‌బాబులను శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. చీకట్ల సతీష్‌ను జంగారెడ్డిగూడెం పోలీసులు వేరే కేసులో అరెస్టు చేసి జైలుకు పంపినట్లు తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసిన సిఐ, ఎస్ఐ, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అప్పు ఇప్పించిన విషయంలో మధ్యవర్తిగా ఉన్న వ్యక్తి తీవ్ర మనస్తాపానికి గురై గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. తిల్లమ్మ చెరువుకు చెందిన మెల్లం సాయిబాబు(33) ష్యూరిటీగా ఉండి తన స్నేహితుడికి రూ.15 లక్షలు అప్పు ఇప్పించాడు. అప్పు కట్టకపోవడంతో సాయిబాబుపై ఒత్తిడి పెరిగింది.తనకు సంబంధం లేదని అప్పు తీసుకున్న వ్యక్తి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈ నెల 14వ తేదీ రాత్రి అప్పు తీసుకున్న వ్యక్తి ఇంటి వద్ద సాయిబాబు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు .అపస్మారక స్థితిలో ఉన్న సాయిబాబును కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం మరణించాడు. ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేశారు.

గోదావరిలో మునిగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గోదావరిలో స్నానానికి దిగిన వ్యక్తి ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇవి.. నగర పంచాయతీ పరిధిలోని క్రాప చింతలపూడికి చెందిన మాదాల వెంకటేశ్వరరావు(57) గురువారం మురమళ్లలో గోదావరి నదిలో స్నానానికి వెళ్లాడు. ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందాడు. అతని మృతదేహం శనివారం అన్నం పల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవి లంక వద్ద గోదావరిలో లభ్యమైంది. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు.

మోటార్ సైకిల్ చోరీ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మోటార్ సైకిల్ చోరీ ఘటన పై బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ముమ్మిడివరం పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం నగర పంచాయతీకి చెందిన చెందిన టిడిపి నాయకుడు విళ్ళ వీరాస్వామి నాయుడు శుక్రవారం రాత్రి అన్నా క్యాంటీన్ వద్ద మోటార్ సైకిల్ పార్క్ చేసి లోపలికి వెళ్లాడు. ఆయన తిరిగి వచ్చేసరికి అతని మోటార్ సైకిల్ చోరీ కి గురైందని వీరాస్వామి నాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ డి జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ట్రావెల్స్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెరవలి

ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో మండలంలో నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన నల్లాకుల వెంకటనరసయ్య(48) మృతి చెందాడు. ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపిన విరవాల మేరకు వెంకటనరసయ్య శనివారం ఉదయం 6 గంటల సమయంలో జాతీయ రహదారిపై టీ కొట్టు వద్దకు టీ తాగేందుకు నడుచుకుని వెళ్తున్నాడు. ఈ సమయంలో తణుకు వైపు నుంచి రావులపాలెం వైపు వెళ్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు అతన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో నరసయ్య అక్కడిక్కడే మృతి చెందాడు. అతని భార్య కనకదుర్గ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు

ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

రౌతులపూడి : మండలంలోని బంగారియ్యపేట గ్రామంలో ఇటుకలబట్టిలో ట్రాక్టర్‌తో మట్టిని తొక్కుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి తిరగబడటంతో పబ్బిరెడ్డి శ్రీనుబాబు(38) శనివారం మృతి చెందాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఇటుక బట్టి యజమాని డిబిడి.కృష్ణార్జున్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

2,400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

పెద్దాపురం : సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 2400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి అర్జునరావు తెలిపారు. మండలంలోని తిరుపతి, జగ్గంపేట మండలం మామిడాడ గ్రామాల్లో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో భాగంగా సారా కేసుల్లో 10 మంది పాత ముద్దాయిలను బైండోవర్ చేసి పెద్దాపురం తహశీల్దార్ కోర్టులో హాజరు పరిచామన్నారు.

ప్రజల ఆశలపై నీళ్లు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహిస్తున్న తొలి బడ్జెట్ సమావేశాలు జిల్లా వాసులను నిరాశ పరిచాయి. గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక అరాచకాలకు పాల్పడిందంటూ 2024 ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు ఎండగట్టారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతామంటూ అనేక హామీలు గుప్పించిన విషయం విధితమే. సూపర్ సిక్స్ పథకాల పేరు చెప్పి ప్రజలను ఆశల పల్లకి ఎక్కించారు. తాజా బడ్జెట్‌లో ఆ పథకాలకూ నిధుల కేటాయింపులకు పొంతనే లేదంటూ విశ్లేషకులు విమర్శలు గుప్పించారు. ఆద్యంతం ఎంఎల్ఎలు తమ అధినేత ఘనతను కీర్తించడంతో పాటు గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం పరిపాటి గామారింది. వ్యవసాయం ప్రధాన ఆధారమైన ఈ జిల్లాలోని సాగునీటి వనరుల కోసం రూ.50 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. గత ప్రభుత్వమూ రూ.80 కోట్లు కేటాయించిన విషయం విధితమే. ఆచరణలో కేటాయించిన నిధులు సైతం వెచ్చింకపోవటంతో కాల్వల పూడిక తీతలకు సైతం నోచుకోలేదు. ఆధునికీకరణ ఊసే లేదు. అదే విధంగా కోనసీమ రైల్వే లైన్‌కు సైతం నిరాశ తప్పలేదు. కీలకమైన కోటిపల్లి - నర్సాపురం రైల్వే లైను పూర్తి కావడం కోసం కోనసీమ ప్రజానీకం ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లేసింది. ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా ప్రభుత్వం స్పందించకపోతే గత ప్రభుత్వానికి పట్టిన దుస్తితి తప్పదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

జోరుగా ప్రజాపోరు

పెరుగుతున్న అధిక ధరలకు వ్యతిరేకంగా, మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగానూ, జమిలి ఎన్నికలను నిరసిస్తూ సిపిఎం చేపట్టిన చేపట్టిన ప్రజాపోరు ఊపందుకుంది. ఈ వారంలో పట్టన కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములై పాలకులపై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలను నిర్వహించి పాలకుల వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు ప్రజల గొంతుకై సమస్యలను వెలుగెత్తేందుకు సిద్ధమైంది. ప్రజలు భాగస్వాములై తమ మద్దతు తెలుపుతున్నారు. మరోవైపు జమిలి ఎన్నికల పేరుతో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు జరుగుతున్న ప్రయత్నాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజాపోరు ముందుకు సాగింది.

పిడిఎఫ్ అభ్యర్థి గోపిమూర్తి నామినేషన్‌కు బ్రహ్మరథం

ఉపాధ్యాయ ఎన్నికలలో పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న బొర్రా గోపి మూర్తి నామినేషన్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు బ్రహ్మరథం పట్టాయి. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో ఇప్పటివరకూ పిడిఎఫ్ విజయ ఢంకా మోగించిన విషయం విధితమే. గెలిచిన అనంతరమూ ఉపాధ్యాయులు, పట్టభద్రుల గళం శాసన మండలిలో వినిపించడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కార దిశగా విశేష కృషి చేశారు. ఈ ఒరవడికి కొనసాగించేందుకు పిడిఎఫ్ అభ్యర్థులు మరోసారి సమాయత్తం అయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి గోపిమూర్తి కోసం భీమవరం నుంచి చేపట్టిన భారీ ర్యాలీ ఉమ్మడి జిల్ల కేంద్రమైన కాకినాడ కలెక్టరు కార్యాలయం వరకూ జరిగింది. 2017 నుంచి 13 మంది ఎంఎల్‌సిలు 23 సార్లు గెలిచిన ఘన చరిత్ర పిడిఎఫ్‌కే సొంతం. ప్రజా ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించిన వారే అభ్యర్థులుగా నిలిచి, ఎన్నికలలో గెలిచి శాసన మండలిలో సైతం తమ గళం విన్పించి గత వాణిని వినిపించారు. అదే ఒరవడిని కొనసాగిస్తామంటూ గోపిమూర్తి తాజా ఎన్నికల బరిలో నిలిచారు.

ఆందోళనలు తీవ్రతరం

ఉద్యోగ సంఘాల ఆందోళనలు మిన్నంటుతున్నాయి. కాకినాడలో క్లాప్ డ్రైవర్లు చేపట్టిన ఆందోళనలు 23వ రోజుకు చేరుకున్న విషయం విధితమే. అయితే పాలనా యంత్రాంగం ఇప్పటికీ స్పందించకపోవటం నిర్లక్ష్యాన్ని దర్పణం పడుతోంది. మరోవైపు ఆశా కార్మికులు, విద్యార్థి సంఘాలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలకు పిలుపునివ్వటంతో వాతావరణం వేడెక్కింది. మరోవైపు వేతన బకాయిలు కోసం 104 ఉద్యోగులు చేపట్టిన ఆందోళనలు కొనసాగుతున్నాయి. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ 108 ఉద్యోగులు చేపట్టిన ఆందోళనలు పతాక స్థాయికి చేరుకున్నాయి. సమ్మెలోకి సైతం వెళ్లేందుకు సంసిద్ధమవటంతో ఆపద్బాంధవికే ఆపద రానుంది. ఈ నేపధ్యంలో పాలనా యంత్రాంగం చొరవ తీసుకుని ఉద్యోగ సంఘాల సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని సుస్పష్టం.

కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

57వ గ్రంథాలయ వారోత్సవాలు మూడో రోజు శనివారం కొనసాగాయి. జిల్లాలోని పలు శాఖా గ్రంథాలయాల్లో గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళు లర్పించారు. గ్రంథాలయాల విశిష్టత కోసం విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

పెద్దాపురం స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో చరిత్ర పరిశోధకులు వంగలపూడి శివకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోష్యుల కృష్ణబాబు, మహాత్మా గాంధీ పాఠశాల హెచ్‌ఎం ఎంఎల్.శివజ్యోతి, బి.రంగారావు, సింగం బుల్లయ్య, మరియమ్మ, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎంఆర్ బాలికోన్నత పాఠశాల సంగీత ఉపాధ్యాయురాలు జి.శేషకుమారి మాట్లాడారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు దేశభక్తి, గేయా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్.వెంకటరాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **యు.కొత్తపల్లి** ఉప్పాడ శాఖా గ్రంథాలయంలో గంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి నలినీప్రియ గ్రాంథాలయల అభివృద్ధికి ఎందరో ఉద్యమకారులు కృషి చేశారని వివరించారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి బందిల రత్నామణి ఆధ్వర్యంలో జూనియర్స్ విభాగం నుంచి పుస్తక పఠనం- ఆవశ్యకత, సీనియర్ విభాగం నుంచి సెల్‌ఫోన్ వాడడం వలన దుష్ఫలితాలు అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. **కరప** మండలంలోని వేళంగి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ నిర్వహించారు. అనంతరం జూనియర్ విభాగంలో 5,6,7 తరగతుల వారికి పరిసరాలు పరిశుభ్రత అనే అంశంపై వ్యాస రచన, డిబేట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యానంద్, ఎం.రామతులసి, వేళంగి గ్రాడ్యుయేట్స్ యూత్ సభ్యులు ఎర్ర విక్రమ్ పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవం సందర్భంగా చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. శాఖా గ్రంథాలయ అధికారి నారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు మౌళీ వెంకటశాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అక్షర విద్యాసంస్థల ఛైర్మన్ పాఠంశెట్టి సతీష్, కరస్పాండెంట్ ఆళ్ళ రవికిషోర్, ఆళ్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ జిగిని అనురాధదేవి పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలను వినియోగించుకోవాలన్నారు.

సహకర పతాకాన్ని ఆవిష్కరిస్తున్న రైతులు

రాయ భూపాలపట్నంలో సహకార వారోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని రాయ భూపాలపట్నం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో సహకార వారోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థలో ప్రజలకు, రైతులకు, వివిధ వర్గాల వారికి సహకార వ్యవస్థ ద్వారా ఉపయోగాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘ పిఐసి డి.రాజేశ్వరరావు, ఆడిటర్స్ ఎంఎస్.రంగనాయకులు, ఇ.సుబ్రహ్మణ్యం, సిఇఒ ఎన్‌వివి.సత్యనారాయణ, పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రిగా చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చిన్న రాజప్ప ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఆయన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. పెద్దాపురం పరిసర ప్రాంతాల ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

పత్రికా ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి అర్బన్ బొమ్మూరు గ్రామ కాపురస్తులు **యర్ర సత్తిరాజు** గారి కుమారుడు **యర్ర గంగాధర్** యావన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం వెలుగుబంద గ్రామ పరిదిలోని జిరాయితీ మెరక సర్వే నెం.**573/2** పూరా ఎ.**6.58** సెంట్ల భూమిలో పడమరవైపు ఉన్న ఎ **5.38** సెంట్ల జిరాయితీ మెరక ఖాళీ నివేశిత స్థలం జలదాని తాతారావు గారి వద్ద నేను పైన తెలిపి భూమికి అగ్రిమెంట్ అయి ఉన్నాను. ఈ భూమి నా స్వాధీన హక్కు భుక్తములలో కలదు. సదరు ఖాళీ స్థలమును ఇతరులు ఈ భూమి మీద నకిలీ డాక్యుమెంట్లు చేయించుకుని ఉన్నారు. ఆ డాక్యుమెంట్లు ద్వారా ఎవరైన కొనుగోలు చేసినచో అవి చెల్లనేరవు నేను తీసుకొనే సివిల్, క్రిమినల్ చర్యలకు భాధ్యులగుదురు.

యర్ర గంగాధర్
సెల్ : 9703428029

భీమేశ్వరాలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

ప్రజాశక్తి - సామర్లకోట

భీమేశ్వర స్వామి ఆలయంలో ఎపి హైకోర్టు న్యాయమూర్తి జయసూర్య కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఇఒ బళ్ళ నీలకంఠం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సూపరింటెండెంట్ ఈశ్వరరావు హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు స్వామి వారి చిత్రపటం, నూతన వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ న్యాయమూర్తి నిరుప భానుదేవ్, మండల రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ యడ్ల శ్రీనివాస్, విఆర్ఒ నూతలపాటి లోవరాజు, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు పాల్గొన్నారు.

ఆశీర్వచనాలు తీసుకుంటున్న న్యాయమూర్తి దంపతులు

IN THE COURT OF THE 9th ADDITIONAL DISTRICT JUDGE (MACT) AT KOVVUR, W.G.DT.
M.V.O.P.No: 50/2024.

Between:
1. Avula Sirisha and others ...**Petitioners.**

And

1. Sri. Vasamsetti Siva Prasad and others ...**Respondents.**

Notice to 1st Respondent.

1st Respondent: Vasamsetti Siva Prasad, S/o. Rama Krishna, aged 32 years, Male, Rider of Motor Cycle bearing No. AP 40 AG 3631, R/o. D.No.71-12-8/1, Main Street, Swaroop Nagar, Rajahmundry City and Mandal, E.G.Dt., Rajahmundry PJCJC.

In the above matter you are the 4th Respondents and for your appearance the case was posted to **16-12-2024**. On that day you can appear on your own or through an Advocate before the Hon'Ble court at **10.30** A.M. Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'Ble court)
Koduri Narasimha Rao
Advocate
Kovvur, E.G.Dt., A.P.

డిసెంబర్ లోగా పనుల పూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను డిసెంబర్ నెలాఖరు లోగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇఇ మల్లికార్జునరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మండల పరిధిలోని చదలాడ, గోరింట, తిరుపతి, వడ్లమూరు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలో 30 రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ వర్కులన్నీ డిసెంబర్ నెలాఖరులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ ఇ.రామకృష్ణయ్య, ఎఇ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఇఇ మల్లిఖార్జునరావు

చీడిగలో సిపిఎం ప్రజాపోరు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రూరల్ మండలం చీడిగలో సిపిఎం గ్రామ శాఖ ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించింది. ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయక పోవడంపై ప్రజలకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 18న కాకినాడ ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, జుత్తుగ శ్రీనివాసరావు, చింతపల్లి అజయ్‌కుమార్, అంకం సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజలకు సమస్యలను వివరిస్తున్న నాయకులు

'అధైర్య పడొద్దు... అండగా ఉంటాం'

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపి కార్యకర్తలు అధైర్య పడవద్దని, అందరికీ అండగా ఉంటామని వైసిపి నాయకుడు మురళీ కృష్ణంరాజు అన్నారు. శనివారం మండలంలోని పోతులూరు గ్రామంలో ఆయన పర్యటించారు. ఇటీవల ప్రమాదంలో గాయపడిన వైసిపి కార్యకర్త డక్కుమాలి దొరబాబును పరామర్శించారు. రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొండి రాంబాబు, శెట్టి సత్యనారాయణ, పంచాది చంటిబాబు, చక్కపల్లి నాగేశ్వరరావు, చక్కపల్లి బుజ్జి పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు, దుస్తుల అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వీర్రాజుపేటలో ఇటీవల జరిగిన దీపావళి బాణాసంచా ప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన మాడా మల్లికార్జున రావు కుటుంబానికి శనివారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడ్డం పెద కాపు నిత్యవసర సరుకులు, వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ యర్రా శ్రీను, ఉల్లి సత్యనారాయణ, మంగ, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి రూ.3 కోట్ల మంజూరు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని ఇంజరం, కాజులూరు మండలం కోలంక గ్రామాలను కలిపే బ్యాంక్ కెనాల్‌పై ఉన్న ఇంజరం వంతెనకు రూ. 3 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ముందు రైతంగానికి ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. ఈ నిధులతో వంతెన నిర్మాణం జరిగితే రైతుల కష్టాలు కొంతమేరకు తీరనున్నాయని చెప్పారు.

కెనాల్ రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి - సామర్లకోట

ఎట్టకేలకు సామర్లకోట కెనాల్ రోడ్డులో గోతులకు మారమ్మతు పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రక్కన గల మాండవ్య నారాయణ స్వామి ఆలయం వంతెన వద్ద నుంచి షుగర్ ఫ్యాక్టరీ వద్ద వరకూ కెనాల్ రోడ్డుకు విపరీతంగా గోతులు పడి రోడ్డు ప్రమాధాలు జరుగుతున్న క్రమంలో కొద్ది రోజుల కితం ఎంఎల్ఎ చిన రాజప్ప రహదారి మరమ్మతులకు ముహూర్తం చేశారు. గోతులకు మరమ్మతు పనులను ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళా మండలి ఆధ్వర్యంలో వన సమారాధన

ప్రజాశక్తి - యానాం

స్థానిక సుభద్ర నగర్‌లో దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా మండలి ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావును పెద్దలు, మహిళలు ఘనంగా సత్కరించారు.

దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేళంగి ట్రస్ట్ ఆఫ్ బొండ ఆధ్వర్యంలో ట్రస్ట్ 18వ అర్ధ సంవత్సర సేవా కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ తరపున 500 మందికి దుప్పట్లు, దయ ఫౌండేషన్ భవన నిర్మాణానికి రూ.10 వేలు, కూరాడలో అనారోగ్యంతో ఉన్న మహిళలకు రూ.10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్డియో పల్మనరి రిస్టిక్యులేషన్ ఆలిండియా అనస్థీషియా వైద్యుల అసోసియేషన్ అధ్యక్షులు, పెయిన్ కిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎస్-ఎస్‌సి.చక్ర రావు, రాజమహేంద్రవరంకు చెందిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గుబ్బల రాంబాబు పాల్గొని ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు బొండ వీర వెంకట సత్యనారాయణ, సత్యకుమారి, డాక్టర్ బొండ సూర్యరావు, అనితరాణి, డాక్టర్ రాజకుమార్ హరిణి డాల్ఫిన్ హోటల్ అధినేత బదిరెడ్డి వెంకన్న, తదితరులుపాల్గొన్నారు.

రీ సర్వే గ్రామ సభలు

ప్రజాశక్తి - యంత్రాంగం

గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ గ్రామంలో రీ సర్వే గ్రామ సభను శనివారం నిర్వహించారు. ఈ సభలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఎస్‌కె.మస్తాని రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. **సామర్లకోట** మండలంలోని వికె.రాయపురం గ్రామంలో రీ సర్వే గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. **పెద్దాపురం** మండలంలోని వాలు తిమ్మాపురంలో రీ సర్వే గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి పాల్గొని రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు.

అపార్ నమోదును పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పెదపూడి

ప్రతి విద్యార్థికి అపార్ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఇఒ -1 కె.సత్యనారాయణ అన్నారు. పెదపూడి గాంధీ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఉపాధాయయులు, విద్యార్థుల తల్లీదండ్రులతో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపార్ నమోదులో చిన్న చిన్న ప్రతిబంధకాలు ఎదరవుతున్నాయన్నారు. పుట్టిన తేదిల్లో నమోదైన పేర్లు, ఆధార్ నమోదైన పేర్లు, స్కూల్లో నమోదైన పేర్లు, అన్ని ఒకే విధంగా ఉంటేనే అపార్ యూనిక్ నంబర్ జనరేట్ అవుతుందన్నారు. ఇలాంటి సమస్యంలు అధిగమించడానికి జి.మామిడాడలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేశారన్నారు. దానిని విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కొవ్వూరి నరేంద్రరెడ్డి, ఇఒపిఆర్‌డి సత్యనారాయణరెడ్డి, సివివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఓటు నమోదుకు గడువు పెంపు

ప్రజాశక్తి - సామర్లకోట

ఎంఎల్‌సి ఓటరు నమోదుకు గడువును పెంపుదల చేసినట్లు తహశీల్దార్ కె.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, ఇతర ఏర్పాట్లపై ఆయన మాట్లాడారు. ఈనెల 20వ తేదీ వరకూ ఓటరు నమోదుకు అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తోటకూర శ్రీనివాసు,కాటంరెడ్డి కామేశ్వరరావు, సంగినీడి భావన్నా రాయణ, కుర్రా నారాయణ స్వామి, గొల్లపల్లి సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్

(A Government undertaking sponsored by Union Bank of India)
డోర్ నెం. 6-418, అరవింద్ నగర్, మోరంపూడి, రాజమండ్రి రూరల్, తూ॥గో॥జిల్లా

మోరంపూడి శాఖ - బంగారు నగల వేలం ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా శాఖలో తీసుకున్న ఋణములు ఎన్ని విధములుగా మీకు సమాచారం పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. ఋణం చెల్లించవలసిన కాలం గడిచినందున ప్రధాన కార్యాలయం వారి ఉత్తర్వుల మేరకు సదరు బంగారు నగలను **ది. 29-11-2024 శుక్రవారం మ॥ గం॥ 3.00లకు** ఈ మోరంపూడి శాఖ ఆవరణలో బహిరంగ వేలం వేసి వారి పేరునున్న బకాయిలు జమ కట్టుకొనుటకు నిర్ణయించడమైనది. వేలములో పాల్గొనదలచినవారు ది. 29-11-2024 మ॥ గం॥ 1.00 లోపు రూ. 5,000/- అడ్వాన్సుగా చెల్లించవలయును. ఎట్టి కారణము చూపకనే వేలమును రద్దు చేయుట గాని, వాయిదా వేయుట గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారం కలదు. వేలం వేసిన బకాయిలు రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. మరియు వేలం తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈదిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిగా తెలియజేయడమైనది.

మోరంపూడి శాఖ, తూర్పుగోదావరి జిల్లా, వేలం తేది: 29-11-2024 సమయం గం॥ 3.00లకు

క్ర.సం.	అప్పు ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు, చిరునామా	నికర తూకం గ్రా॥
1.	718030100070608	షేక్ ముంతాజ్ బేగం	39.100
2	718030100077319	గుమ్మిడి నాగమణి	23.800
3	718030100075357	గుమ్మిడి నాగమణి	10.000

మోరంపూడి
17-11-2024
బ్రాంచి మేనేజర్
చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, మోరంపూడి, సెల్: 9100903271

ప్రకటన

ది. 15-11-2024 నాడు శ్రీమతి సాగి అమృతవల్లి W/o. సాగి కుమార్ (లేటు) మరియు సాగి సర్వజ్ఞ D/o. సాగి కుమార్ (లేటు) ఎదుర్లంక నుండి విశాఖపట్నం ప్రయాణించుచుండగా, వారికి చెందిన డాక్యుమెంట్లుతో కూడిన బ్యాగ్గు ఒకటి పడిపోయినది. అందులో సాగి కుమార్ గారికి చెందిన (SRO, ఆనందపురంలో రిజిస్టరు కాబడిన) దస్తావేజు నెం. 1216/2015 మరియు దానికి లింకు డాక్యుమెంటు ముదునూరి జయచంద్ర రాజు కి చెందిన (SRO, భీమిలిలో రిజిస్టరు కాబడిన) దస్తావేజు నెం. 1747/2005 మరియు సాగి కుమార్ పేరున ఉన్న (SRO, ద్వారక నగర్‌లో రిజిస్టరు కాబడిన) దస్తావేజు నెం. 2731/2006 పైన ఉదహరించిన మూడు దస్తావేజులు పోయినవి. ఎవరికైనా ఈ దస్తావేజులు దొరికినచో వాటిని వెంటనే 8074256283 కు ఫోన్ చేసి సమాచారం అందజేయగలరు. సదరు దస్తావేజులపై ఇతర వ్యక్తులు ఎవరైనా ఎట్టి లావాదేవీలు జరిపినను మేము బాధ్యులం కాము. పూర్తి హక్కులు సాగి కుమార్ కు వారసులమైన సాగి అమృతవల్లి మరియు సాగి సర్వజ్ఞ లకు మాత్రమే ఉన్నవని తెలియజేయడమైనది.

సాగి అమృత వల్లి మరియు **సాగి సర్వజ్ఞ**
డోర్ నెం. 2-58A, మెయిన్ రోడ్,
ఎదుర్లంక, ఐ.పోలవరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533464
ఫోన్: 8074256283

IN THE COURT OF II ADDITIONAL DISTRICT JUDGE: M.M.DISTRICT AT :: MEDCHAL
O.S.No. 5 OF 2024

Between:
Smt. Madhuri Dilip Shahu,
Rep. by her GPA Holder Sri. Subham Sahoo ...Plaintiff

And

Vijay Kumar & others ...Defendants

To,
131. Medisetti Ram Babu S/o. M.Venkata Ramana, R/o. 3-22, Gurajanapalli village, Karapa Mandal, East Godavari District, A.P.
Defendants 131

Please take Notice that my Client Smt. Madhuri Dilip Shahu, W/o. Late. Papalal Sahu @ Devi Singh, Rep. by her GPA Holder Sri. Subham Sahoo has filed the above suit against Vijay Kumar & 175 other Defendants including you on file of the Hon'ble II Additional District Judge, M.M.District, at Medchal vide O.S.No. 5/2024 seeking Partition and separate possession of her half share in respect of the Suit Schedule Property i.e, land admeasuring Ac. 5-35 Guntas or 28,435 Sq. yards in Survey Nos. 206, 207, 208, situated at Mallampet village, the then Quthbulapur Mandal, R.R.District, now comes under Dundigal Municipality, Dundigal- Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District which is bounded by North: Dry lands in Survey No. 211, 212, 205, 200, South: Neighbors land, East:Dry lands in Survey No. 198 and East: Dry lands in Survey No.209 along with an Interim Application vide I.A.No.106/2024 filed under Order 39 Rule 1 & 2 R/w Section 151 of CPC seeking grant of Ad-Interim Injunction restraining the Defendants from selling or transferring the Suit Schedule Property to third parties pending disposal of the above suit and the same is posted to 26-11-2024 for your appearance. Inspite of this notice if all of you fail to attend before the above mentioned court on 26-11-2024 at 10.30 A.M, all of you will be set ex-party and the Hon'ble Court will be pleased to pass appropriate orders as per the material available on record.

//BY ORDER OF THE COURT//
D. RAJA AMARESH
Advocate
 # Mulgi No. 14, Maheshwari Chambers, Somajiguda, Hyderabad Cell: 9346921735

వేలం ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (సీనియర్ డివిజన్)
ఇ.పి.నెం. 64/2017
ఓయస్.నెం. 263/2012

బిట్వీన్:
శ్రీ విజయదుర్గ ఫైనాన్స్, నిడదవోలు, మేనేజింగ్ పార్ట్నర్, రిప్రజెంటెడ్/ఇట్స్ శ్రీ కొనిజేటి వెంకట సుబ్బారావు, తండ్రి బాల కొండయ్య, బిజినెస్, డోరు నెం.7-1-8/1, గణపతి సెంటర్, నిడదవోలు, తూ.గో.జిల్లా
డి.హెచ్.ఆర్/పిటీషనరు/వాది

మరియు

1. గుంటూరు సామ్రాజ్యం(డైడ్)
2. గుంటూరు సత్యన్నారాయణ రెడ్డి, తండ్రి (లేటు) సుబ్బారెడ్డి, పురుషుడు, రిటైర్డ్ ఉద్యోగి, వయస్సు 70 సం॥లు, కుమ్మర్లవీధి, నిడదవోలు (గ్రామము/మండలము)
3. గుంటూరు శ్రీనివాసులు రెడ్డి, తండ్రి సత్యన్నారాయణ రెడ్డి, పురుషుడు, లారీ డ్రైవర్, వయస్సు 45 సం॥లు, కుమ్మర్లవీధి, నిడదవోలు గ్రామము / మండలము.
4. గుంటూరు తిరుమలరెడ్డి, తండ్రి సత్యన్నారాయణ రెడ్డి, పురుషుడు, ప్రైవేటు ఉద్యోగి, వయుస్సు 46 సం॥లు, కుమ్మర్లవీధి, నిడదవోలు (గ్రామము/మండలము).

జె.డి.ఆర్.లు/రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై నెంబరు దావా డిక్రి వసూలు నిమిత్తం శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారము జెడిఆర్‌లు తాలూకు ఈ క్రిందిషెడ్యూలు దాఖల స్థిరాస్థిని ది.**19-12-2024**వ సం॥ము తేదీన పై కోర్టు వారి ఎదుట వేలం నిర్వహించబడును. కావున పాడుకొనదలచిన వారు మిగిలి వివరములకు పై కోర్టు నాజర్ గారి వద్ద గాని, డిహెచ్‌ఆర్ తరుపు అడ్వకేటు గారి వద్ద తెలుసుకొనవలెను.

షెడ్యూల్డు ఆస్తి

గతంలో పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా నిడదవోలు సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫిసులో చేరిన నిడదవోలు మండలము, నిడదవోలు మునిసిపల్ ఏరియా, నిడదవోలు గ్రామము తాలూకు, ఆర్.యస్.నెం.**335** రుకు డోరు నెం. **7-1-8/2**రులో చ.గ.**226** లలో పడమర వైపు చ.గ.**76 1/2** స్థలము అందులో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి ఫ్లోర్ డాబా ఇంటికి హద్దులు.

తూర్పు : అ.55లు తెలగారెడ్డి పద్మావతి గారి తనఖా వ్రాయించుకొన్న షెడ్యూలు ఆస్థి
దక్షిణం : అ 12.5లు మల్లవరపు వెంకటేశ్వరరావు గారి స్థలం.
పడమర : అ 55లు తాటి సత్యన్నారాయణ గారి స్థలం,
ఉత్తరం : అ 12.5 లు మునిసిపల్ సిమెంటు రోడ్డు

ఈ హద్దుల మధ్య చ.గ.**76 1/2** స్థలం అందులో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి ఫ్లోర్ తలుపులు, కిటికీలు, ద్వారబంధములు, పై కప్పు ఇందలి కరెంటు సర్వీసు ఎక్విప్‌మెంట్, నీటి హక్కులు మరియు లోగడ నుండి రివాజుగా ఉండి ఉన్న సమస్త ఈజుమెంటు హక్కులతో సహా.

డిహెచ్‌ఆర్ విలువ : రూ, 1,50,000/-లు
అమీనా విలువ : రూ.40,00,000/-లు

ఎస్.సుబ్బారావు
కొవ్వూరు అడ్వకేటు,కొవ్వూరు
ది.16-11-2024 సెల్.9492917811